

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

● పెరిగిన ఉత్తీర్ణత శాతం..

జిల్లాలో ప్రథమ సంవత్సరం ఫలితాల్లో గత యేడాది కంటే ప్రస్తుత యేడాది 4.65 శాతం ఉత్తీర్ణత పెరిగింది. ద్వితీయ సంవత్సరంలో గత విద్యా సంవత్సరం కంటే ప్రస్తుత విద్యా సంవత్సరంలో 4.4 శాతం ఉత్తీర్ణత పెరిగింది. కాగా ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా 18వ స్థానాన్ని, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 24వ స్థానంలో నిలి చింది. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్‌లో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా 25వ స్థానంలో ప్రథమ సంవత్సరం ఒకేషనల్ కోర్సులో 33వ స్థానంలో నిలిచింది. గత యేడాది జగిత్యాల జిల్లాలో ద్వితీయ సంవ త్సర ఫలితాలు 64.29 శాతం కాగా ప్రస్తు తం 68.73 శాతం సాధించింది. ప్రథమ సంవత్సరంలో గత యేడాది 51.69 శాతం ఫలితాలు సాధించగా ప్రస్తుత యేడాది 56.34 శాతం ఫలితాన్ని జిల్లా కైవసం చేసుకుంది. గత యేడాది ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 44.15 శాతం ఫలితాలు రాగా ప్రస్తుత యేడాది 46.54 శాతం, ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో గత యేడాది 55.89 శాతం ఫలితాలు రాగా ప్రస్తుత యేడాది 65.88 శాతం ఫలితాన్ని సాధించింది.

- ఫస్టియర్‌లో మొత్తం ఉత్తీర్ణత 56.34 శాతం
- సెకండ్ ఇయర్‌లో 68.73 శాతం పాస్
- 22వ తేదీ నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

జగిత్యాల, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ఫలితా ల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. మంగళవారం ఇంటర్‌బోర్డు ప్రకటిం చిన ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 68.73 శాతం, ప్రథమ సంవత్సరంలో 56.34 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ద్వితీయ సంవత్సరంలో బాలికలు 3,137 మంది పరీక్షలకు హాజరుకాగా 2,465 మంది పాసై 78.58 శాతం ఉత్తీర్ణత సాధించారు.

బాలురు 2,233 మంది హాజరు కాగా 1,226 మంది పాసై 54.09 శాతం ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరంలో బాలికలు 3,550మంది పరీక్షలకు హాజరుకాగా 2,443 మంది 68.82 శాతం ఉత్తీర్ణత కాగా, బాలురు 2,554 మంది హాజరుకాగా 996 మంది 39శాతం ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవ త్సరం ఒకేషనల్‌లో 65.88 శాతం ఉత్తీర్ణత కాగా అందులో బాలురు 49.78 శాతం, బాలికలు 86.82 శాతం ఉత్తీర్ణులయ్యారు.

● వొకేషనల్ ఫలితాలు ఇలా..

ప్రథమ సంవత్సరం వొకేషనల్‌లో 46.54శాతం ఉత్తీర్ణత లభించగా ఇందులో బాలురు 31.23శాతం, బాలికలు 68.43శాతం ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్‌లో 803మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 529 మంది ఉత్తీర్ణులై 65.88శాతం ఫలితాన్ని సాధించారు. ఇందులో బాలురు 454 మంది పరీక్షలకు హాజరు కాగా 226 మంది ఉత్తీర్ణులై 49.78 శాతం, బాలికలు 349 మంది పరీక్షలకు హాజరుకాగా 303 మంది ఉత్తీర్ణులై 86.82 శాతం ఫలితాన్ని సాధించారు. ప్రథమ సంవత్సరం ఒకేషనల్‌లో 969 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 451 మంది ఉత్తీర్ణులై 46.54 శాతం ఫలితాన్ని సాధించారు. ఇందులో బాలురు 570 మంది పరీక్షలకు హాజరు కాగా 178 మంది ఉత్తీర్ణులై 31.23 శాతం, బాలికలు 399 మంది పరీక్షలకు హాజరుకాగా 273 మంది ఉత్తీర్ణులై 68.43 శాతం ఫలితాన్ని సాధించారు.

● రీ కౌంటింగ్ ఫీజుకు ఈనెల 30 వరకు అవకాశం

విద్యార్థులు ఏదైనా సబ్జెక్టులో తక్కువ మార్కులు వచ్చినా, ఎటు వంటి అనుమానాలున్నా రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఈనెల 30వ తేదీ లోపు నిర్ణీత ఫీజు చెల్లించి ఫలితాలు నిర్ధారించుకోవడానికి ఇంటర్ బోర్డు అవకాశం కల్పించింది. ఫీజు చెల్లించిన విద్యార్థులు స్కాన్డ్ జవాబు పత్రాలు పొందవచ్చని ప్రకటించింది. ప్రస్తుతం పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం వచ్చే నెల 22వ తేదీ నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంటర్ విద్యాధికారి బొప్పరాతి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య.. : కలెక్టర్ సత్యప్రసాద్



ప్రతిభ చూపిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నా మని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కన బరచిన విద్యార్థులను ఇంటర్ విద్యాధికారి బొప్పరాతి నారాయణతో కలిసి కలెక్టర్ సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

● ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్



ధాన్యం తూకం వేస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కోరారు. ధర్మపురి మండలంలోని దొనూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ఏఎంసీ వైస్‌చైర్మన్ సంగ నర్సింహులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్, ఏఎంసీ పాలకవర్గ సభ్యులు ఎన్నం మదుకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు తోట సురేందర్, చంద్రయ్య, దాసరి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

●బుగ్గారం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాస్, కాంగ్రెస్ మండల ఉపాధ్య క్షుడు నర్సాగౌడ్, రైతుసమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు సత్యనారాయణరావు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కస్తూరి మల్లేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన

మేడిపల్లి, ఏప్రిల్ 22: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కట్లకుంట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యాధునిక గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంత రం దమ్మన్నపేట గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్, మండల పార్టీ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, రాజాగౌడ్, నర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, జలందర్‌రెడ్డి, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

కొడిమ్యాల, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి) : కాంట్రాక్ట్ అధ్యాపకులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని వారు కోరారు. మండలంలోని నాచుపల్లి జేఎన్‌టీయూలో కాంట్రాక్ట్ అధ్యాపకులు చేస్తున్న సమ్మె మంగళవారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ బాధలను పట్టించుకొని న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో కాంటాక్ట్ అధ్యాపకులు డాక్టర్ వినోద్, రాకేష్, వెంకటేష్, రాజేష్, దిలీప్, రాజేందర్, సమ్రస్‌సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

రహదారుల మరమ్మతు చేపట్టాలి

ధర్మపురి, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి పట్టణంలోని ప్రధాన రహదారుల మరమ్మతు చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్‌కు మంగళవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గాజు భాస్కర్ మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలోని ప్రధాన రహదారులు అసంపూర్తి నిర్మాణాలతో ప్రయాణికులు, వాహనదారులు ప్రమాదాలకు గురవు తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో రహదారుల ఇరువైపులా ఉన్న ఇళ్లను కూలగొట్టారని పేర్కొన్నారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, అసెంబ్లీ కో కన్వీనర్ బండారు లక్ష్మణ్ పాల్గొన్నారు.

'తల్లిదండ్రుల పోషణ విస్మరిస్తే చర్యలు'

జగిత్యాల అర్బన్, ఏప్రిల్ 22(ఆంధ్ర జ్యోతి): తల్లిదండ్రుల పోషణను విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ బీసత్య ప్రసాద్ హెచ్చరించారు. మంగళ వారం తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసి యేషన్ జిల్లాశాఖ ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన పోస్టర్‌లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్‌కు మార్ నిరాదరణకు గురవుతున్న వృద్ధుల కు అందిస్తున్న సేవలను అభినందిం చారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ నాయకులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్మల ప్రకాశ్‌రావు, పిసి హన్మంత్‌రెడ్డి, బొల్లం విజయ్, డిండిగాల విఠల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

బుగ్గారం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగా లలో రాణించాలని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం మండల విద్యావనరుల కేంద్రంలో ఉన్న త పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్‌టెస్ట్ నిర్వహించారు. మండలస్థాయి టాలెంట్ టెస్టులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరికొండకు చెందిన దీక్షిత ప్రథమస్థానం సాధిం చింది. యశ్వంతరావుపేట పాఠశాలకు చెందిన కుసుమాంజలి ద్వితీయస్థానం, సిరికొండ పాఠశాలకు చెందిన అభినయ తృతీయ స్థానంలో నిలువగా బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మోహ న్‌రెడ్డి, సీఆర్‌పి పురుషోత్తం, ఎమ్‌ఐఎస్ రాజేష్, ఐఈఆర్‌పి సమత, సీసీఓ హరిత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక'

జగిత్యాల, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారద ర్శకంగా చేపట్టాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈనెల 30లోగా ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. మంగళ వారం ఇందిరమ్మ ఇళ్ల భూభారతి, ఎల్‌ఆర్‌ఎస్ తదితర అంశాలపై కలెక్టర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీ కరణ 25 శాతం ఫీజు రాయితీ పొడిగింపుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేసే విదంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్దిదారులను ఎంపిక పూర్తిచేయాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోకవర్గానికి 35 వందల ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. భూభారతి క్రింద పైలెట్ ప్రాజెక్ట్ క్రింద చేపట్టిన మండ లాల్లో ముందస్తుగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డీఓలు, గృహనిర్మాణ శాఖ ఈ ఈ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణం

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి) : మండలంలోని యామపూర్ గ్రామంలో మంగళవారం వేంకటేశ్వరస్వామి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చన, అభిషేకలు, వేదమంత్రోత్సవాలు నిర్వహించి స్వామి వారి కళ్యాణం జరిపారు. ఉదయం నుంచి భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి కల్యాణన్ని తిలకించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే భూ భారతి

● కలెక్టర్ సత్యప్రసాద్



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

సారంగాపూర్, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి): భూముల సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు దరణి చట్టం కంటే మెరుగైన సేవలు పొందేల ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. భూములకు సంబంధించిన ప్రతి సమస్యను భూ భారతి చట్టం ద్వారా పరిష్క రించుకోవ్వని పేర్కొన్నారు. ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి, హద్దులతో కూడిన మ్యాప్‌ను పొం దపరచనున్నట్లు తెలిపారు.

'ధరణితో రైతులకు నష్టం'

ధరణితో రైతులకు నష్టం జరి గిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. భూ మ్యాప్ ద్వా రా భూ యజమానుల హక్కులు భద్రంగా ఉంటాయని అన్నారు. రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంతక ముందు కోనాపూర్ సహకార సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసుధన్, తమశీల్దార్ ఎండీ జమీర్, ఎంపీడీవో సీహెచ్ గంగాధర్, నాయకులు కోండ్ర రాంచందర్‌రెడ్డి, గుర్రాల రాజేందర్‌రెడ్డి, డిల్లీ రామారావు, సుధాకర్‌రావు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

రాయికల్, ఏప్రిల్ 22 (ఆంధ్ర జ్యోతి): రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో మంగళవా రం వ్యవసాయ, ఉద్యానశాఖల ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను తెలిపారు. కార్యక్ర మంలో ఏవో ముక్తేశ్వర్, ఏఈవో సౌజన్య, లోహియా కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ రాజేష్, రైతులు తంగెళ్ల రాజేశ్వర్ రెడ్డి, బొంతల ఆదిరెడ్డి, ఏలేటి లక్ష్మారెడ్డి, రమేష్ తదిత రులు పాల్గొన్నారు.

ధరిత్రి దినోత్సవం

రాయికల్, ఏప్రిల్ 22 (ఆంధ్ర జ్యోతి): రాయికల్‌లోని విశ్వశాం తి పాఠశాలలో మంగళవారం ధరిత్రి దినోత్సవం నిర్వహిం చారు. పర్యావరణాన్ని పరిరక్షిం చుకోవాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ అన్నారు. కార్యక్రమంలో డైరెక ర్లు మచ్చ లలిత, విద్యాస్వేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుస్తకం..హస్తభూషణం

నేడు ప్రపంచ పుస్తక దినోత్సవం



కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): చిరిగిన చొక్కా అయినా తొడుక్కో.. కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో అన్నారు పెద్దలు. పుస్తకం మస్తిష్కానికి జ్ఞాన బలం. విజ్ఞానాన్ని పెంచి పుస్తకాలు ప్రగతికి సోపానాలవుతాయి. పుస్తక పఠనంతో అపరమిత విజ్ఞానం సొంతమవుతుంది.


పుస్తక దినోత్సవ నేపథ్యం..

ఏప్రిల్ 23న విలియం షేక్స్పియర్ పుట్టిన, మరణించిన రోజు. మిగ్యుల్ డి సెర్వంటెస్, గార్సిలాసో డి వేగా వంటి ప్రముఖ రచయితలు ఇదే రోజు మరణించారు. వారి తో పాటు ప్రపంచ ప్రఖ్యాత రచయితలకు నివాళులర్పించేందుకు 1995లో పారిస్‌లో జరిగిన యునెస్కో జనరల్ కాన్ఫరెన్స్‌లో ఏప్రిల్ 23ను ప్రపంచ పుస్తక దినోత్సవంగా ప్రకటించారు. ఇది యునెస్కో ద్వారా ప్రతీ సంవత్సరం నిర్వహించే ప్రపంచ వ్యాప్త కార్యక్రమం.

పుస్తకాల ప్రాధాన్యం

పుస్తక పఠనం ద్వారా కలిగే ఆనందం, సాహిత్య ప్రాధాన్యం, పుస్తకాలపై ఆసక్తి పెంపొందించడం, అంతర్జాతీయ స్థాయిలో రచయితలను గౌరవించడం వంటి అంశాలు ప్రపంచ పుస్తక దినోత్సవ ఉద్దేశాలు.

పుస్తకాలు అన్ని రూపాల్లో నేర్చుకోవడానికి, మనల్ని మనం తెలుసుకునేందుకు తోడ్పడుతాయి. ప్రపంచాన్ని అర్థం చేసుకునేందుకు సహకరిస్తాయి. అలరిస్తాయి. దీర్ఘకాలిక అక్షరాస్యత పెరుగుదల, మేధో వృద్ధి, సృజనాత్మకత, శాశ్వతంగా సమాజంలో మార్పు వంటి అంశాల్లో ప్రధాన పాత్ర పోషిస్తాయి. పాఠకుల్లో పఠన ప్రేమను ప్రేరేపించడంతో పాటు పాఠశాలలు, గ్రంథాలయాలు, ఇతర సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వివిధ పుస్తకాలను అందుబాటులోకి తీసుకు రావాల్సిన అవసరం ఉంది. కవులు, రచయితలు, ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించాల్సిన అవసరం ఉంది. పలువురు కవులు, రచయితలు, పుస్తక ప్రియులు తమ వద్ద ఉన్న ఒకే రచయితకు చెందిన రెండుకు పైగా ఉన్న పుస్తకాలు, తాము సేకరించిన పుస్తకాలను ప్రభుత్వ, ప్రైవేట్ గ్రంథాలయాలకు అందించి విజ్ఞాన విస్తృతికి తోడ్పడుతున్నారు. పలు సందర్భాల్లో ప్రదర్శనల్లో వారి వారి పుస్తకాలను ప్రదర్శిస్తున్నారు. ముఖ్య వేదికల్లో పుస్తకాలను ఉచితంగా బహూకరించి పుస్తకం విలువను చాటి చెబుతున్నారు.



ధాన్యం తరలించాలని రైతుల ఆందోళన

గంభీరావుపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మంగళవారం రైతులు ఆందోళన చేపట్టారు. కొనుగోలు సెంటర్లు ప్రారంభించి నెల రోజులు అవుతున్నా తూకం వేసిన వడ్లను తరలించడం లేదని రైతులు ఆరోపించారు. కొనుగోలు సెంటర్ పక్కనే ఉన్న సిద్దిపేట-కామారెడ్డి ప్రధాన రహదారిపై వడ్ల బస్తాలను పెట్టి నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఎస్ఐ ప్రేమానందం, ఏఎస్ఐ శ్రీని వాస్‌రెడ్డిలు సిబ్బందితో వచ్చి రైతులను సము దాయించారు. ఫోన్‌లో సంబంధిత అధికారులతో ధాన్యం తరలించేందుకు వాహనాలను పంపించాలని ఎస్ఐ ప్రేమానందం మాట్లాడటంతో రైతులు శాంతించారు.



గంభీరావుపేటలో నిరసన తెలుపుతున్న రైతులు



రుద్రంగిలో తడిసిన ధాన్యం

తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

వీర్నపల్లి : వరిధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తున్నారంటూ మండిపడ్డ వీర్నపల్లి మండలం వన్‌పల్లి గ్రామరైతులు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ముట్టడించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

రుద్రంగి : రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం అరగంట పాటు ఈదురుగాలులతో కురిసిన అకాల వర్షానికి రైతులు విలవిలలాడారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్, సింగిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. మరికొంత మంది రైతుల ధాన్యం వర్షం నీటిలో కొట్టుకుపోవడంతో కన్నీరు మున్నీరయ్యారు. కోతకు వచ్చిన వరి పంటలు రాలిపోయి నీటి పాలయ్యాయి. మ్యాచర్‌కు వచ్చిన ధాన్యం కూడా తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే తడిసిన ధాన్యంను కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌పై కేసు నమోదు

వేములవాడ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : వేములవాడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు చెన్నమనేని రమేష్‌పై సీఐడీ విభాగం పోలీసులు కేసు నమోదు చేశారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో కేంద్ర ప్రభుత్వాన్ని మోసం చేసి భారతదేశ పౌరసత్వాన్ని పొందినట్లు వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్‌లోని సీఐడీ విభాగం అధికారులు చెన్నమనేని రమేష్‌పై ఐపీసీ 465, 468, 471, సెక్షన్ 12 ఆఫ్ ఇండియన్ పాస్‌పోర్ట్ యాక్ట్ 1967, సెక్షన్ 14 ఆఫ్ ద ఫారినర్స్ యాక్ట్ 1946, సెక్షన్ 17 ఆఫ్ ఇండియన్ సిటిజెన్‌షిప్ యాక్ట్ 1955 ప్రకారం కేసు నమోదు చేశారు. చెన్నమనేని రమేష్ భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తూ గత డిసెంబర్ నెలలో రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడంతో పాటు ప్రతివాది ఆది శ్రీనివాస్‌కు 25 లక్షల రూపాయల పరిహారం, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీకి 5 లక్షల రూపాయల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఈ మేరకు సోమవారం చెన్నమనేని రమేష్ న్యాయవాదులు రాష్ట్ర హైకోర్టులో పరిహారం, జరిమానాకు సంబంధించిన సొమ్మును డీడీ రూపంలో చెల్లించారు. ఈక్రమంలో చెన్నమనేని రమేష్‌పై సీఐడి పోలీసులు కేసు నమోదు చేయడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

బోయినపల్లి, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. మంగళవారం పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు కనిపించడంతో పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

భవనం పైనుంచి పడి కార్మికుడి మృతి

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ విద్యానగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న భవనం పై అంతస్థు నుంచి ప్రమాదవశాత్తు కిందపడి ఎడ్ల వెంకటేశం(50) అనే భవననిర్మాణ కార్మికుడు మృతి చెందాడని రెండో టౌన్ పోలీసులు తెలిపారు. రామడుగు మండలం షానగర్‌కు చెందిన వెంకటేశం మంగళవారం కరీంనగర్‌లో భవననిర్మాణ పనులకు వచ్చాడని తెలిపారు.

అకాల వర్షంతో నేలరాలిన మామిడి



వట్టిమల్లలో నేలరాలిన మామిడికాయలు



తిర్మలాపూర్‌లో నేలరాలిన మామిడి కాయలు

కోనరావుపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : కోనరావుపేట మండలంలో సోమవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో మామిడి, వరి పంటలు దెబ్బతిన్నాయి. కోనరావుపేట మండలం మట్టిమల్ల, నిమ్మపల్లి, ఎగ్లాస్పూర్ గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో మామిడికాయలు నేలరాలాయి. చేతికొచ్చిన వరి పంటలు దెబ్బతిన్నాయి. నేలరాలిన పంటలను అధికారులతో నష్ట పరిహారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

కొడిమ్యాల: కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామంలో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో వర్షం కురువడంతో మామిడి కాయలు నేలరాలాయి. పంట చేతికి వచ్చే సమయంలో మామిడి నేల రాలటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. నాచుపల్లి, కొడిమ్యాలలో స్వల్పంగా వర్షం కురవటంతో కొంత సేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

మహిళ మెడలోని గొలుసు చోరీ

కొడిమ్యాల, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లగొండ గ్రామంలో సోమవారం రాత్రి ఆరుబయట నిద్రిస్తున్న చిన్నవేని నర్సవ్వ మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకు పోయినట్లు కొడిమ్యాల ఎస్సై ఎస్ సందీప్ మంగళవారం తెలిపారు. అదే రోజు మండలంలోని నమిలికొండ గ్రామ పీరీల మజీద్ తాళాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి అందులోని వెండి వస్తువులను ఎత్తుకుపోయినట్లు ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నకిలీ ఏజెంట్ల అరెస్టు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఖజకిస్తాన్ పంపిస్తానని మోసం చేసిన నకిలీ ఏజెంట్లు బుర్ర నర్సగౌడ్, నాడెం నర్సయ్యలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లంతకుంటకు చెందిన రేగుల మోహన్, బోయినిపల్లికి చెందిన పోలే తిరుపతి ఇతర దేశాలకు ఉపాధికోసం పోవడానికి ప్రయత్నిస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న నిజామాబాద్ జిల్లా దరిపల్లికి చెందిన నర్సగౌడ్, అతడి స్నేహితుడైన పెద్దపల్లి జిల్లా కుమ్మరికుంట గ్రామానికి చెందిన నాడెం నర్సయ్యలు బాధితుల వద్ద నుంచి రూ.3.55లక్షలు తీసుకొని నకిలీ వీసా, ఫ్లైట్ టికెట్లు ఇచ్చారు. వీటిని తీసుకొని మోహన్, తిరుపతి ఢిల్లీ వెళ్లగా నకిలీవని తేలింది. డబ్బులు ఇవ్వాలని అనేక సార్లు కోరినా తప్పించుకోవడంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఇద్దరు నకిలీ ఏజెంట్లను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

రాజీవ్ రహదారిపై కారు ఢీకొని యువకుడి మృతి

తిమ్మాపూర్/కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 22, (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో రాజీవ్‌రహదారిపై రోడ్డు పక్కకు ఆగి ఉన్న వ్యక్తిని ప్రమాదవశాత్తూ కారు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎల్ఎండీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దొప్ప సంతోష్ కుమార్(32) తన డీసీఎం వాహనంలో మక్క కంకులతో మేడ్చల్ జిల్లా నూతనకల్ గ్రామంలో అన్‌లోడ్ చేసి తిరిగి ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులో డీసీఎం ఆపి కిందికి దిగాడు. తన స్నేహితు డి కోసం రోడ్డు పక్కన వేచి చూస్తున్న క్రమంలో హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపునకు అతి వేగంగా, అజాగ్రత్తగా వస్తున్న కారు సంతోష్ కుమార్‌ను ఢీకొంది. ఈ సంఘటనలో సంతోష్‌కుమార్‌కు తీవ్ర గాయాలై అక్కడే మృతి చెందాడు. మృతుని భార్య దొప్పల స్రవంతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



సంతోష్ (ఫైల్)

చెక్ డ్యామ్‌లో పడి యువకుడి మృతి

వీణవంక, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు చెక్ డ్యామ్‌లో పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండల కేంద్రానికి చెందిన దార క్రాంతిరాజ్ (19) అనే యువకుడు సోమవారం సాయంత్రం కాలకృత్యాలు తీసుకోవడానికి చెక్‌డ్యామ్ వద్దకు వెళ్లాడు. రాత్రి అయిన కూడా క్రాంతిరాజ్ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామంలోని చుట్టూ పక్కల వెతికారు. చెక్ డ్యామ్ నీటిలో ఓ బాలుడు తెలుతు కనబడగా సదరు వ్యక్తులు ఒడ్డుకు తీసుకురాగా క్రాంతిరాజ్‌గా గుర్తించారు. ప్రమాదవశాత్తు కాలు జారి, ఈత రాకపోవడంతో నీటిని మునిగి మృతి చెందినట్లు నిర్ధారించారు. మంగళవారం మృతుడి తల్లి దార స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

వడదెబ్బతో చిరువ్యాపారి మృతి

ఇల్లంతకుంట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన పాత భూమయ్య(55) అనే చిరువ్యాపారి వడదెబ్బతో మంగళవారం మృతిచెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. భూమయ్య ఇంటింటికీ తిరుగుతూ చింతగింజలను కొనుగోలు చేస్తుంటాడు. ఎప్పటి మాదిరిగానే సైకిల్‌పై 5 కిలోమీటర్ల దూరంలోని రహీంఖాన్‌పేట గ్రామానికి వెళ్లి ఇంటింటికి తిరుగుతుండగా ఒక్కసారి కిందపడిపోయాడు. గ్రామస్థులు 108 వాహనంలో సిరిసిల్ల ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందాడని వైద్యులు ధ్రువీకరించారు. భూమయ్యకు భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.



భూమయ్య (ఫైల్)

వృద్ధురాలి ఆత్మహత్య

బుగ్గారం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): బుగ్గారం మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన కట్ట గంగమ్మ (61) గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు కొంతకాలంగా టీబీతో గంగమ్మ బాధపడుతోంది. దీంతో జీవితం మీద విరక్తి చెంది మంగళవారం ఉదయం వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. కొడుకు కట్ట తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



గంగమ్మ(ఫైల్)

యువకుడి ఆత్మహత్య

బోయినపల్లి, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : ఓ యువకుడు తన ప్రైవేట్ ఫొటోస్ ఫ్రెండ్స్ బయట పెడతారేమోనని భయాందోళనకు గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన బోయినపల్లి గ్రామంలో మంగళవారం వెలుగులోకి వచ్చింది గ్రామానికి చెందిన సుందరగిరి రాకేష్ (24) కరీంనగర్ పట్టణంలో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. గత శుక్రవారం రాకేష్ ఇంటికి వచ్చి ఉదయం పూట బయటకు వెళ్లాడు కుటుంబ సభ్యులు రాకేష్ ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. అయితే రాకేష్ గ్రామ శివారులో మృతి చెంది మంగళవారం కనిపించడంతో పోలీసుల కు సమాచారం అందించారు. అంతకు ముందు కొద్దిరోజులుగా రాకేష్ ప్రవర్తనలో మార్పు ఉండడంతో తండ్రి మల్లేశం అడగా తన వ్యక్తిగత ప్రైవేట్ ఫొటోలు స్నేహితుల వద్ద ఉన్నాయని అవి బయటకు వస్తాయేమోనని, ఇంకేమైనా కారణం ఉందేమోనని మృతుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుకున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.



రాకేష్ (ఫైల్)

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని విట్టంపేట గ్రామ శివారులోని వరద కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం పొలాలకు వెళ్తున్న రైతులు వరద కాలువలో మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహం ఎడమ చేతిపై త్రిశూలం గల పచ్చబొట్టు ఉన్నదని ఎవరికైనా తెలిస్తే 8712656794 ఫోన్‌నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఆకునూరి రాజేశ్వరి(49) అనే వివాహిత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. రాజేశ్వరి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆయాగా పని చేస్తుంది. ఈ నెల 18న కుటుంబ సమస్యలతో క్షణికావేశంలో రాజేశ్వరి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆసుపత్రిలో మూడు రోజులుగా చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలి భర్త రవికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ కె. కృష్ణ తెలిపారు.

ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన

● టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మేక రమేష్ బాబు



కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్‌శాఖ ఉద్యోగులు

గణేశ్‌నగర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయం ఎస్ఈ ఆఫీసులో మంగళవారం ఏర్పాటుచేసిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని టీజీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ, మేక రమేష్ బాబు తెలిపారు. ఈ ఫోన్ ఇన్ కార్యక్రమం మధ్యాహ్నం 12గంటల నుంచి ఒంటిగంట వరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఫోన్ కాల్స్ సమస్యలు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కరీంనగర్ టౌన్ డివిజన్, కరీంనగర్ రూరల్ డివిజన్, హుజురాబాద్ డివిజన్ లో మొత్తం కలిపి 24 ఫోన్ కాల్స్ వచ్చినాయి అన్నారు. ఈ సమస్యలను సత్వరమే పరిష్కారం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డీ ఈ లు కే ఉపేందర్, జె రాజాం, ఎం తిరుపతి, ఎస్ఏఓ, రాజేందర్ ప్రసాద్,ఏడీలు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం అన్నారు. మంగళవారం చైర్మన్ మల్లేశంతో కలసి అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం గ్రంథాలయ ఆవరణలో సుడా నిధులతో టైల్స్ ఎలా వేశారో పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ఉండాలని డీఈని ఆదేశించారు. పాఠకులు, విద్యార్థులతో ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కుర్చీలు కొన్ని అవసరమని వారు కోరగా కొత్త కుర్చీలను చైర్మన్ తెప్పించారని సిబ్బంది తెలిపారు. బాలల గ్రంథాలయాన్ని కూడా సందర్శించి బాలలతో ముచ్చటించారు. బాగా చదువుకొని సమాజోపయోగకర వ్యక్తులుగా శక్తులుగా ఎదగాలని పేర్కొన్నారు



టైల్స్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం

కిరాణాషాపులో చోరీ

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ భగత్‌నగర్‌లో సోమవారం అర్ధరాత్రి ఒక కిరాణంషాపులో గుర్తుతెలియని దొంగలు చొరబడి నగదును ఎత్తుకుపోయారు. కిరాణంషాపు షెట్టర్ తెరచిన దొంగలు కౌంటర్‌లోని 3,700 రూపాయల నగదుతో పాటు కొన్ని వస్తువులను ఎత్తుకుపోయారు. ఈ మేరకు బాధితుడు బచ్చు దామోదర్ రెండో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

జగిత్యాలరూరల్, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామానికి చెందిన అబ్బల్‌బీకి చెందిన ఇల్లు మంగళవారం షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అబ్బల్ బీ ఇద్దరు కుమారులు విదేశాల్లో ఉంటున్నారు. ఇంట్లో ఉన్న ఫ్రిజ్‌కు షార్ట్‌సర్క్యూట్ సంభవించి మంటలు అంటుకున్నాయి. స్థానికులు ఫైర్‌ఇంజిన్‌కు సమాచారం అందించి సిబ్బంది సహాయంతో మంటలు ఆర్పివేశారు. సుమారు 3.5 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు.

అంత్యక్రియల్లో శునకం

మృతుల బంధువులతో కలిసి స్నానం



కర్మకాండల కోసం వెళ్తున్న వారి వెంట శునకం

జగిత్యాలరూరల్, ఏప్రిల్22 (ఆంధ్ర జ్యోతి): జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఓ శునకం గ్రామం లో కొన్ని నెలలుగా ఎవరు చనిపోయినా అంత్యక్రియల్లో పాల్గొంటోంది. అంత్యక్రియలు పూర్తయిన అనంతరం గ్రామ శివారులో గల చెరువులో స్నానం చేస్తోం ది. కర్మకాండలు నిర్వహించే సమయం లోను శ్మశానం వరకు వెళ్లి కార్యక్రమాలు పూర్తయ్యేవరకు అక్కడే ఉండి మృతుల కుటుంబసభ్యులతో ఇంటివరకు వెళ్తుంది. కొన్ని నెలలుగా శునకం తీరును గమనించిన పలువురు సోషల్‌మీడియాలో వైరల్ చేశారు.



చెరువులో స్నానం చేస్తున్న శునకం

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన యువకుడు గడ్డి నరేందర్(24) ఈ నెల 21న రాత్రి మండల కేంద్రంలో ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యకు యత్నించగా హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడని పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపారు. తన కొడుకు మరణానికి కారణమైన మహిళపై చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లి గడ్డి లక్ష్మీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

హత్యాయత్నం కేసు నమోదు

ఫైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ప్రేమ వ్యవహారంలో హత్య చేయడానికి యత్నించిన యువకుడిపై గోదావరిఖని టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ గ్రామానికి చెందిన ఓ యువతితో గోదావరిఖనికి చెందిన రాకేష్‌కు కొంతకాలంగా సాన్నిహిత్యం ఉన్నది. ఈక్రమంలో తన స్నేహితుడైన రాజును సదరు యువతికి పరిచయం చేశాడు. యువతి రాజుతో తరచూ ఫోన్ మాట్లాడం గమనించిన రాకేష్ జీర్ణించుకోలేకపోయాడు. తనను కాదని రాజుతో మాట్లాడుతుండడంతో రాజుని హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. ఈ నెల 20న జనగామ శివారుకు రావాలని యువతి మొబైల్ నుంచి రాకేష్ రాజుకు మెసేజ్ పంపాడు. యువతి పిలిచిందని నమ్మిన రాజు గ్రామ శివారుకు వెళ్లాడు. అక్కడ వేచి చూస్తున్న రాకేష్ రాజుపై వెంట తెచ్చుకున్న కత్తితో దాడిచేసి గాయపరిచాడు. తీవ్రంగా గాయపడ్డ రాజును కరీంనగర్ తరలించారు. బాధితుడి మామ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాకేష్ పై హత్యాయత్నం కేసు నమోదు చేశారు.

ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ జయకేతనం



విద్యార్థులతో కలిసి విజయసంకేతం చూపుతున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్‌రెడ్డి

సుభాష్‌నగర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్ అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. ద్వితీయ సంవ త్సరం బైపీసీలో జె.అంజన 1000 మార్కులకు 997 మార్కులతో రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచింది. ఎంపీసీ లో కె.రుత్విక్ 996 మార్కులు సాధించాడు. పి.శ్రీనిత్య రెడ్డి 995, ఎం.రుత్విక 995, ఎ.లక్ష్మీప్రసన్న 995, ఎస్. సేవిత 994, వి.రుషి కేష్ 994, వి.సాహితి 994, ఎస్. కార్తికేయ 994, జి.లక్ష్మీప్రసన్న 994, ఎస్. కీర్తి 994, ఎస్.అక్షత 994, వి.సాహితి 994, కె.వర్షిణి 994, ఎం.కీర్తి 994 మార్కులు సాధించారు. 990 ఆపై మార్కులు సాధించినవారు 128 మంది, 900 మార్కులు ఆపై మార్కులు 2293 మంది ఉన్నారు. ఎంఈసీలో వి.అక్షయ్‌వర్ధన్ 988, వి.రిషిత 988, సీఈసీలో బి.గ్రీష్మా 987, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో 470 మార్కులకు ఎస్. లహరి 468, హప్సహస్నాన్ 468, తహారానూర్ 468, టి. అన్వితరెడ్డి 468, సీహెచ్ అమతౌరాజ్ 468, పి.కీర్తిశ్రీ 468, జె.ప్రసూనాశ్రీ 468, ఎస్.కృష్ణవేణి 468, జి.తరుణ్ 468, డి.నాగాసాగర్ 468, జె. ప్రణవ్ తేజ 468, ఎ.శశి వర్ధన్‌రెడ్డి 468, ఎల్.హాసిని 468, ఎం. శ్వేత 468, కె.పల్లవి 468, కె.అనుపమ 468, ఎ.నిచిత 468, జి.తరుణ్ 468, జి.లక్ష్మీప్రియ 468, మొత్తం 20 మంది విద్యార్థులు 468 మార్కులు సాధించారు. 66 మంది 467 మార్కులు సాధించారు. బైపీసీలో 440 మార్కులకు నభిలా తరీమ్ 438, సామాపి రదోష్ 438, 10 మంది విద్యార్థులు 437 ఆపై మార్కులు సాధించారు. ఎంఈసీలో 500 మార్కులకు ఆర్. చిద్విలాప 491 మార్కులు, సీఈసీలో 500 మార్కులకు పి.భవజ్ఞ 493 సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఇటీవల ప్రకటించిన ఐఐటీ మెయిన్స్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుతంగా రాణించారని, రాబోయే నీట్, ఎంసెట్ ఫలితాల్లోనూ విజయం సాధిస్తారని అన్నారు.

డాక్టర్ అవుతా: అంజన, 997 మార్కులు



డాక్టర్ కావాలనేది నా లక్ష్యం. అందుకోసం చాలా కష్టపడి చదువుతున్నా. ముఖ్యంగా మా లెక్చరర్లు చాలా బాగా పాఠాలు చెప్పారు. ఎలా చదవాలనే విధా నాన్ని నేర్పారు. అది నాకు ఎంతగానో ఉపయోగపడింది.

సివిల్స్ కొట్టాలనేది కల: కే.రుత్విక్, 996 మార్కులు



సివిల్స్ సాధించాలనేది నా కల. అందుకుతగ్గట్టుగా నేను చదువుతున్నా. మా కాలేజీ లెక్చరర్లు చాలా బాగా చదువు చెబుతున్నారు. వారు సూచించిన విధంగా చదివి ఇన్ని మార్కులు సాధించాను.

ట్రినిటి విద్యార్థుల విజయఢంకా





విద్యార్థులను అభినందిస్తున్న ట్రినిటి విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి

సుభాష్‌నగర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ట్రినిటి కళాశాలల విద్యార్థులు విజయఢంకా మోగించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు జి.మధురిమ 468, డి. సిరివైష్ణవ్య, ఆర్.ఉమాదేవి, వికాశసాహి, కె.శశాంక్, ఎ.లహరిక, ఈ. అనూష, బి.వైష్ణవి, వి.అర్చన, మేకల వైష్ణవి, ఎ.హారిక, కె.శ్రీవర్స, ఎస్. శ్రీజ, పి.రిషిక, జె.శరణ్య, ఫబిటైనాయత్, ఎం. రశ్మిత, జి.నేహా, వి. నిఖిత మొత్తం 18 మంది విద్యార్థులు 467 మార్కులు, 48 మంది విద్యార్థులు 466 ఆపైన, 67 మంది విద్యార్థులు 465 మార్కులు సాధించారు. బైపీసీలో పి.సహస్ర, ఎల్. హేమ నందిని 440 మార్కులకు 438 సాధించారు. జె.సౌమ్య, కె.విజయలక్ష్మి, సీహెచ్ హాసిని 437 మార్కులు సాధించగా, 16 మంది విద్యార్థులు 436 మార్కులు, 21 మంది విద్యార్థులు 435 మార్కులు, సీఈసీ విభాగంలో వై.వైష్ణవి 494, డి.రాహుల్ 490 మార్కులు, ఆర్‌పీ దీపిక 490, ఎంఈసీలో భువనవిజయ్ 479, ఎ.శ్రావణి 467 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో 1000 మార్కులకు వి.రశ్మిత 995, జి.అజయ్, బి.హితేష్, సీహెచ్ బాలాజి, ఎం.సంధ్య, కె.ప్రణతి, కె.సాయిసంహిత 994, 13 మంది విద్యార్థులు 993 మార్కులు, 21 మంది విద్యార్థులు 992 మార్కులు ఆపైన, 27 మంది విద్యార్థులు 991 మార్కులు ఆపైన, 30 మంది విద్యార్థులు 990 మార్కులు ఆపైనా సాధించారు. బైపీసీలో డి.జ్యోత్స్నశ్రీ 996, వి.మహతి, కె .పల్లవి 994 మార్కులు సాధించారు. నలుగురు 993 మార్కులు ఆపైన, ఏడుగురు విద్యార్థులు 992 మార్కులు ఆపైన, 12 మంది విద్యార్థులు 991 మార్కులు ఆపైన, 16 మంది విద్యార్థులు 990 మార్కులు సాధించారు. సీఈసీలో ఎ.శృతి 981 మార్కులు, ఎంఈసీలో రిశకశర్మ 980 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభిందన సభలో ట్రినిటి విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఫౌండేషన్ మెరుగుపరుస్తూ, కచ్చితమైన ప్రణాళికతో అనుకున్న సమయంలో సిలబస్‌ను పూర్తి చేశామన్నారు.

డాక్టర్‌ను అవుతా :జ్యోత్స్నశ్రీ, 996 మార్కులు



డాక్టర్ కావాలన్నది నాకల. అందుకోసం నేను ఇప్పటినుంచే ఎంతో కష్టపడి చదువుతున్నా. లెక్చరర్లు, నా కుటుంబసభ్యులు ప్రోత్సహిస్తున్నారు. ఇంటర్‌లో ప్రణాళికతో చదివాను.

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవుతా: వి.రష్మిత, 995 మార్కులు



సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలనుకున్నాను. దానికి కావాల్సిన విధంగా చాలా కష్టపడి చదువుతున్నా. మా లెక్చరర్లు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంది.

శ్రీచైతన్య విద్యాసంస్థల విజయభేరి





విద్యార్థులతో కలిసి విజయసంకేతం చూపుతున్న శ్రీచైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి

గణేశ్‌నగర్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్ శ్రీచైతన్య విద్యార్థులు విజయభేరి మోగించారు. మంగళవారం ఫలితాలు వెలువడిన సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్‌రెడ్డి విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య గ్రూప్ అఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుంచి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్‌గా నిలవడం సంతోషంగా ఉందన్నారు.

ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో 1000 మార్కులకు ఆర్.వైష్ణవి 993, ఎ.లాస్యికా 992, జి. శ్రీనిత్య 991, పి.భరత్ రెడ్డి 991, ఇ.అకిరానందన్ 991, బైపీసీలో ఎ.అభ్యుదయ 994, ఎన్.భార్గవి 992, పి.స్ఫూర్తిశ్రీ 990, బి.రోహిత్ 990, సీఈసీలో ఎ.మధు మిత 961, ఎంఈసీలో మెరుగు భాను ప్రకాశ్ 951. మొదటి సంవత్సర ఫలితాల్లో ఎంపీసీలో ఎ. లక్ష్మీహాసిని 468, జి.శ్రీహిత 467, పి.హాసిని రావు 467, ఎం. సాత్విక 467, జి.శ్రీనిధి 467, కె.మైత్రి 467, 22 విద్యార్థులు 466, 14 మంది విద్యార్థులు 465, బైపీసీలో ఈ.అఖిల 437, ఔష సినివాసన్ 437, ఎస్. విష్ణు 436, వి.లహరి 436, ఆర్.అక్షయశ్రీ 436, సీహెచ్. కార్తిక్ 436, 430పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 13 మంది, ఎంఈసీ విభాగంలో ఎల్.కమలేశ్ కుమార్ 474, సూర మనీష 470. సీఈసీ విభాగంలో టి. హరిణి 492, కె.అంజలి 491 మార్కులు సాధించినట్లు వివరించారు. కార్యక్ర మంలో శ్రీచైతన్య డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి,డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు మల్లారెడ్డి, రాధాకృష్ణ, మోహన్‌రావు, ఏజీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటర్మీడియెట్‌లో కోటా ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న కోటా రెసొనెన్స్ చైర్మన్ డాక్టర్ అంజిరెడ్డి

భగత్‌నగర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్‌ఫలితాల్లో కోటా ఇన్స్టిట్యూట్ రెసోనెన్స్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ డాక్టర్ అంజిరెడ్డి తెలిపారు. కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అతి తక్కువ మంది విద్యార్థులతో రాష్ట్రస్థాయి మార్కులు సాధించినట్లు, 92 శాతంతో జిల్లాలోనే అత్యధిక పాస్ పర్సెంటేజీ సాధించి చరిత్ర సృష్టించినట్లు చెప్పారు. ఇంటర్ జూనియర్ ఎంపీసీలో టి.బావన, జి.సాయి, అక్షిత, సహన, అహన్య, శ్రీఅక్షిత, పి.సంజన 467 మార్కులు, కె.కీర్తన, ఎం. అక్షయ, కె.అక్షయ్ వర్ధన్, బి.సహస్రశ్రీ, టి.విజయ్ వర్ధన్, ఎం. నివ్యరెడ్డి, కె.సాత్విక్, సీహెచ్ హస్యచరెడ్డి 466 మార్కులు సాధించారని, 465 మార్కులు ఏడుగురు, 464 మార్కులు పది మంది, 460 పైగా మార్కులు పది మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. జూనియర్ బైపీసీలో ఎం.శ్రీష 436 మార్కులు, బి.సాయి త్రిషర 435, వై.వంశిక, ఎ.సంజనా నాయక్, ఎం.తేజస్వీ 432 మార్కులతోపాటు ఎనిమిది మంది విద్యార్థులు 430కి పైగా మార్కులు సాధిచారన్నారు. సీనియర్ ఇంటర్‌లో రాష్ట్రస్థాయిలో ఎం.శ్రీనిత, ఎస్.శృతి 987 మార్కులు, ఆరుగురు విద్యార్థులు 980కి పైగా మార్కులు సాధించినట్లు చెప్పారు.

యాదవులను బీసీ ఏలోకి మార్చాలి..

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దేవేందర్ యాదవ్..

గంబీరావుపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : యాదవులను కేటగిరి బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్‌యాదవ్ పేర్కొన్నారు. గంబీరావుపేట మండల ముస్తాఫనగర్‌కు చెందిన కొక్కు దేవేందర్ యాదవ్ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మంగళవారం తన నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని యాదవ సంఘం నాయకులు పెద్దఎత్తున వచ్చి దేవేందర్‌యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 16 శాతం ఉన్న యాదవులకు యాదవ కార్పొరేషన్‌కు చైర్మన్, డైరెక్టర్లను నియమించి, ప్రతి బడ్జెట్‌లో 5వేల కోట్లు కేటాయించాలన్నారు. గొర్ల, మేకల రాష్ట్ర ఫెడరేషన్‌కు కూడా చైర్మన్, డైరెక్టర్లను నియమించాలన్నారు. యాదవులకు మంత్రి పదవి, మూడు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వాలన్నారు. కోకాపేటలోని యాదవ భవన్‌ను వెంటనే ప్రారంభించాలన్నారు. గొర్ల కాపర్లకు జీవో నం.559, 1016 ప్రకారం ప్రతి గ్రామంలో 5 నుంచి 10 ఎకరాల బంజరు భూమి కేటాయించాలన్నారు. రాష్ట్ర పాల డెయిరీ చైర్మన్, డైరెక్టర్లుగా యాదవులనే నియమించాలన్నారు. 50 ఏళ్ల దాటిన గొర్ల కాపర్లకు ప్రతినెలా రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చెవుల మల్లేశం, అగ్గలి రాజు, శ్రావణ్ కుమార్, కృష్ణకాంత్ యాదవ్, వెంకట్‌యాదవ్, మహేష్‌యాదవ్, బొంగు మల్లేశం యాదవ్, దేవేందర్ యాదవ్, శ్రీకాంత్‌యాదవ్, గొడుగు దేవయ్య, రవి యాదవ్, నాగరాజు,రాజు, మల్లేశం, అన్వేష్, కృష్ణమూర్తి ఉన్నారు.



దేవేందర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

కొండగట్టులో భక్తుల రద్దీ



చలువ పందిళ్ల కింద సేదతీరుతున్న భక్తులు

మల్యాల, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానం మంగళవారం భక్తులతో కిక్కిరిసింది. వేలాదిగా తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో అభిషేక పూజలు చేశారు. అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. కాగ హనుమాన్ చిన్న జయంతి సమీపిస్తుండడంతో వేలాదిగా సోమవారం రాత్రికే కొండపైకి చేరుకున్న అంజన్న దీక్షపరులు వేకువజామునే స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. దాదాపుగ ఇరవై వేలకు పైగా స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో శ్రీకాంత్‌రావు, పర్యవేక్షకులు హరిహరనాథ్, సునీల్, చంద్రశేఖర్ ఇతర అధికారులు పర్యవేక్షించారు. వందలాది వాహనాలతో ఘాట్‌రోడ్డు, జేఎన్‌టీయూ మార్గం, పార్కింగ్ ప్రదేశం నిండిపోయాయి.



కొండగట్టు ఆలయ ఆవరణలో భక్తుల సందడి

కొండగట్టులో పార్కింగ్ స్థలాల ఏర్పాటు

● ఆలయం వరకు వాహనాల్లో రావద్దు ● ఈవో శ్రీకాంత్‌రావు

మల్యాల: కొండగట్టు ఆలయానికి వచ్చే భక్తుల వాహనాల కోసం కొండపైన రెండు చోట్ల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. వచ్చే నెలలో జరిగే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల కోసం, విద్యాసంస్థలకు వేసవి సెలవుల నేపథ్యంలో ఇటీవల భక్తుల రద్దీ పెరగడంతో కొండపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందన్నారు. వాహనాలను పోలీస్ చెక్‌పోస్టు ముందు గల పార్కింగ్ స్థలంతో పాటు వైజంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్‌లోనే నిలపాలని ఈవో కోరారు. భక్తులకు అసౌకర్యంగా మారిన దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగుల వాహనాలకు మినహాయింపు ఉంటుందని భక్తులు సహకరించాలని ఈవో కోరారు.

పదేళ్ల వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్‌లో చేరిక

జగిత్యాల ఎమ్మెల్యేపై మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి విమర్శ

జగిత్యాల, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పదేళ్ల బీఆర్‌ఎస్‌లో ఉండి వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఇప్పుడు కాంగ్రెస్ ముసుగులో చేరి అభివృద్ధి చేస్తానంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్‌ను ఉద్దేశించి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జైబాపు..జై బీమ్..జై సంవిధాన్ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.



జగిత్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు

పట్టణంలోని గాంధీనగర్ నుంచి మంచినీళ్ల బావి వరకు రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. గాంధీనగర్‌లో గల అంబేద్కర్, మహాత్మ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దకాలం బీఆర్‌ఎస్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడి కాంగ్రెస్ కార్యకర్తలు సాధించుకున్నదే ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వమన్నారు. అభివృద్ధి మాకు చేత కాదా అని, మాకంటే ఎక్కువ అనుభవం ఉందా నీకు అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్‌ను ఉద్దేశించి జీవన్ రెడ్డి ప్రశ్నించారు. స్వార్థ ప్రయోజనాలే అభివృద్ధి అని చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. గతంలో తాను రాష్ట్ర స్థాయిలో పోటీ పడి జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని చెప్పారు. దశాబ్దకాలం బీఆర్‌ఎస్ పాలనలో పద వులు అనుభవించి, స్వార్థ ప్రయోజనాల కోసం అభివృద్ధి ముసుగు వేసుకొని కాంగ్రెస్ కార్యకర్తల కాళ్లలో కట్టెలు పెడుతున్నారని జీవన్‌రెడ్డి ఆరోపించారు.

రాహుల్‌గాంధీ ఆలోచన విధానాలను అమలు చేయాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జేఎన్‌టీయూ కళాశాల, వ్యవసాయ కళాశాల, నాక్ శిక్షణ కేంద్రం, 25 ఎకరాల్లో మామిడి మార్కెట్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. పేదల సంక్షేమానికి ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త మోహన్, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి జీవన్ రెడ్డి, నాయకులు గుంటి జగదీశ్వర్, అల్లాల సరిత రమేశ్, నక్క జీవన్, గిరిధర్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిప్పరి అనిత, అనుమల్ల జయశ్రీ, రేణుక మొగిలి, పద్మ సంగరావు, పద్మ రాజేందర్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌యూలో బ్యాచిలర్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు

సెమిస్టర్ ఫీజు షెడ్యూల్

గణేశ్‌నగర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వ విద్యాలయ పరీక్షల నియంత్రణ విభాగంలో బ్యాచిలర్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ క్యాటరింగ్ టెక్నాలజీ కోర్సులో రెండో సెమిస్టరు, నాలుగో సెమిస్టర్, ఆరో సెమిస్టర్ పరీక్షల ఫీజు షెడ్యూల్‌ను పరీక్షల నియంత్రణ ఆదికారి డాక్టర్. సురేష్‌కుమార్ మంగళవారం విడుదల చేశారు. వచ్చే నెలలో పరీక్షలు ఉంటాయని, అపరాధ రుసుము లేకుండా ఈ నెల 28 వరకు చెల్లించాలని పేర్కొన్నారు. రూ.300 అపరాధరుసుముతో వచ్చే నెల 5వ తేదీలోగా ఆన్‌లైన్ పద్ధతిన చెల్లించాలని సూచించారు. 2018-19 సంవత్సరం కోర్సులో ప్రవేశం పొందిన బ్యాక్‌లాగ్ విద్యార్థులకు కూడా వన్‌టైం చాన్స్ అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూడాలని తెలిపారు.

‘ఉపాధి హామీ పనిదినాలు తగ్గించొద్దు’

భగత్‌నగర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పనిదినాలు తగ్గించొద్దని బీకేఎంయూ రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధి హామీ పని దినాల్లో కోత విధించే కుట్రలను ఆపాలని, లేకపోతే కూలీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తోందన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీలకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పెండింగ్‌లో ఉన్న 26 వేల కోట్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఖనిలో వైభవంగా రేణుక ఎల్లమ్మ బోనాలు





మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, బోనాలతో ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాకూర్

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): గౌడ కులస్థులకు అండగా ఉంటానని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రేణుక ఎల్లమ్మ ఆలయం నిర్మించడం హర్షనీయమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. మంగళవారం రాత్రి రేణుక ఎల్లమ్మ బోనాల సందర్భంగా గోదావరి ఖని చౌరస్తాలో మక్కాన్‌సింగ్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాం చందర్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం లోని పెద్ద ఎత్తున మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా వచ్చారు.



బోనాలతో భారీగా తరలి వచ్చిన మహిళలు

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

రాయికల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని రాయికల్ పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్ అన్నారు. సభకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. అలాగే మండలంలోని అల్లీపూర్ గ్రామంలో జిల్లా యూత్ అధ్యక్షుడు దావ సురేష్, మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, మండల, పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అల్లీపూర్ పీఏసీఎస్ చైర్మన్ యాదవనేని రాజలింగం, మండల ప్రధాన కార్యదర్శి కొండపల్కుల రత్నాకర్ రావు పాల్గొన్నారు.

'డిసెంబర్‌లోగా బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు'

జగిత్యాల అగ్రికల్చర్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): భారతీయ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్)లో ఈ యేడాది డిసెంబర్ చివరివరకల్లా 5జీ సేవలు అందుబాటులోకి రానున్నట్లు బీఎస్ఎన్ఎల్ డివిజనల్ ఇంజనీయర్ వెంకటేశ్వర్లు తెలిపారు. జగిత్యాల టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయ ఆవరణలో కస్టమర్ సర్వీస్ మంత్ క్యాంప్ పేరుతో మెగా మేళా నిర్వహించగా అపూర్వ స్పందన వచ్చింది. అనంతరం జూనియర్ టెలికాం ఆఫీసర్ ఉదయవాణి మాట్లాడుతూ మొబైల్ సేవలు, ఎఫ్‌టీటీహెచ్, ఈబీ, ఎల్‌సీ సేవలను వినియోగదారులకు చౌక ధరలకే అందిస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌డీఈ శ్రీహరి, రఘువరణ్, కనక, జహంగీర్, పాషా, రవీందర్, జేఈ మీనయ్య తదితరులున్నారు.

నేడు ఆలయ వార్షికోత్సవం

గొల్లపల్లి, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి): గొల్లపల్లి మండలం బీంరాజ్‌పల్లి గ్రామం లోని అభయాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

27న మోడల్‌స్కూల్ ప్రవేశ పరీక్ష

కొడిమ్యాల, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 2025-2026 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించడానికి ఈనెల 27న ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి. లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరవ తరగతి ప్రవేశం కోసం 27న ఉదయం, 7, 8, 9, 10 తరగతులలో మిగులు సీట్ల భర్తీ కోసం మధ్యాహ్నం పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులు హాల్ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి

కథలాపూర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ పరిరక్షణకు అందరు ముందుకు రావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తక్కళ్ళపల్లి, బొమ్మెన గ్రామాల్లో జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, చెదలు సత్యనారాయణ, వెగ్యారపు శ్రీహరి, అల్లకొండ లింగంగౌడ్, విజయ్, వాకిటి రాజరెడ్డి, పిడుగ తిరుపతిరెడ్డి, కారపు గంగాధర్, పంజాల సత్యనారాయణ ఉన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మల్లాపూర్, ఏప్రిల్, 22 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా చల్లగా చూడు స్వామి అంటూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం మండలంలోని రాఘవపేట గ్రామంలో మల్లన్న స్వామి జాతరలో ఆయన పాల్గొని స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం రేగుంట లోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మల్లాపూర్, ఏప్రిల్, 22 (ఆంధ్రజ్యోతి): వరి కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకోచ్చి ప్రభుత్వం అందజేస్తున్న మద్దతు ధరను పొందాలని ఏఎంసీ చైర్మన్ అంతడపుల పుష్పలత-నర్సయ్య అన్నారు. మంగళవారం మండలంలోని సాతారం, చిట్టాపూర్, ముత్యంపేట, మొగిలిపేట, సిరిపూర్ గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, తహసీల్దార్ వీర్‌సింగ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం దేవరాజ్, సీసీలు రమేష్, లక్ష్మీరాజం, రాజు, స్రవంతి, వివోఏలు, నిర్వాహకులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

'రైతులకు పీసీసీ అధ్యక్షుడు క్షమాపణ చెప్పాలి'

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రైతులకు టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని జగిత్యాల మాజీ జడ్పీచైర్‌పర్సన్ దావ వసంతసురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్, గొల్లపల్లె గ్రామాల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించి ముఖ్యనాయకులతో వసంత సమావేశం నిర్వహించారు. అనంతరం లక్ష్మీపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంగళవారం మాట్లాడారు.

●కథలాపూర్: వ్యవసాయం ఆంధ్రా ప్రాంతం వారు నేర్పించారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రైతులకు అవమానించడం ఆంధ్రా పాలకుల మన్ననలు పొందడం కోసమేనని ఆరోపించారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు



నవ్య జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల అగ్రికల్చర్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో జిల్లా కేంద్రానికి చెందిన నవ్య బాలికల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో సత్తా చాటారని నవ్యజూనియర్ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ఫస్ట్ ఇయర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు గానూ సాంబారు హిమవర్షిణి 433 సాధించి రాష్ట్రస్థాయితో 3వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. బైపీసీ సెకండ్ ఇయర్‌లో 1000మార్కులకు గానూ గడిపెల్లి హసిని 990, ఎంపీసీ విభాగంలో శ్రీమంతుల లాస్య 989 మార్కులు సాధించారు. ఎంపీసీ ఫస్ట్ ఇయర్ విభాగంలో 470 మార్కులకు గానూ శ్రీపాద మీనాక్షి 462, బొరగల్ల హంసిక 462, గుమ్ముల రోహిత 462, చిట్యాల చరణ్య 462 మార్కులు సాదించగా, సీఈసీ సెకండ్ ఇయర్‌లో 1000 మార్కులకు గానూ ఆకుల సాత్విక 946 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అభినందించారు.

●శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య జూనియర్ కళాశాలకు జూనియర్ ఎంపీసీ విద్యార్థి బొజ్జ శ్రీచరణ్ 468 మార్కులు సాధించగా, సీనియర్ ఇంటర్ విభాగంలో ఉప్పు అఖిల 992 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని కళాశాల కరస్పాండెంట్ మునిపట్ల రాజేందర్, డైరెక్టర్ నేరెళ్ల మల్లేశం గౌడ్ లు తెలిపారు. ఫస్ట్ ఇయర్ విభాగంలో ఎంపీసీలో శ్రీలేఖ 466, శ్రీవల్లి 466, అశ్విని 464 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం విభాగంలో 1000 మార్కులకు గానూ ఎంపీసీ విభాగంలో 990, బైపీసీ విభాగంలో సాత్విక 951, సీఈసీలో సాయికుమార్ 966, వైష్ణవి 963 మార్కులు సాధించినట్లు తెలిపారు.

●ఇంటర్ ఫలితాల్లో శ్రీఎస్ఎస్‌వి జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గానూ లావణ్య 464, కీర్తి 464 మార్కులు సాధించగా, సీఈసీ విభాగంలో 500 మార్కులకు గానూ ఎండీ ఫిరోజ్ 474, ఆకాష్ 473 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో రయ్యాన్ ఖాన్ 991 మార్కులు సాధించగా వీరిని కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ, ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేష్ అభినందించారు.

●శ్రీవాణి సహకార జూనియర్ కళాశాలలో..

విద్యార్థులు రెండో సంవత్సర ఫలితాల్లో తమ సత్తాచాటారు. బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గానూ శ్రీవైష్ణవి 986, అక్సానాజ్ 977, ఎంపీసీ విభాగంలో లతిక 975, రియా 972 మార్కులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను భారతీయ నాగరిక సమితి అధ్యక్షులు కాసుగంటి సుధాకర్‌రావు, తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవీ నర్సింహారెడ్డి, ప్రిన్సిపాల్ సిరిసిల్ల రాజేందర్, రంగారెడ్డి, దామోదర్‌రావు, స్వామి, చారితో పాటు అధ్యాపకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

●జగిత్యాల పట్టణానికి చెందిన ఇఫ్రాయాసిన్ ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 989 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చింది. హైదరాబాద్‌లోని మదీనగూడ శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఈమె ఇటీవల విడుదల అయిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 90శాతం పర్సంటైల్ సాధించడం పట్ల పలు హర్షం వ్యక్తం చేశారు.

●పొరండ్ల విద్యార్థిని ప్రతిభ

జగిత్యాలరూరల్ : జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామానికి చెందిన గూడ అక్షర ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండోర్యాంక్ సాధించింది. హైదరాబాద్‌లోని శ్రీవశిష్ట కాలేజీలో విద్య నభ్యసిస్తున్న అక్షరది వ్యవసాయ కుటుంబం.



గూడ అక్షర

● కోరుట్ల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల : కోరుట్ల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 55.46శాతం, రెండ సంవత్సరంలో 67.28శాతం విద్యార్థులు ఉతీర్ణత సాధిం చినట్లు కళాశాల ఉపన్యాసకులు తెలిపారు. ప్రభుత్వ బాలుర పాఠశాలలో మెదటి సంవత్సరం 54 శాతం, రెండవ సంవత్సరం 74 శాతం ఉతీర్ణత శాతం పోందినట్లు కళాశాల ఉపన్యాసకులు పేర్కోన్నారు.

●మాస్ట్రో జూనియర్ కళాశాలలో..

పట్టణంలోని మాస్ట్రో కళాశాలలో మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో తుబా ఆనమ్ 465 మార్కులు, బీపీసీ విభాగంలో ఎండి నిషాయత్ 436 మార్కులు, ఉజ్మా 436 మార్కులు సాధించినట్లు కళాశాల కరస్పాడెంట్ ఆకుల రాజేష్ తెలిపారు. సీఈసీ విభాగంలో ఎంబేరి జాగృతి 500 మార్కులకు 489 మార్కులు సాధించినట్లు అయన తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో సంకోజు నిహారికి 1000 మార్కులకు గాను 993 మార్కులు, బీపీసీ విభాగంలో సాయస్త నురైన్ 992, సీఈసీ విభాగంలో బోగ మహాలక్ష్మి 984 మార్కులు సాధించినట్లు రాజేష్ తెలిపారు.



విద్యార్థులతో మాస్ట్రో కరస్పాండెంట్ రాజేష్

అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ



హఫ్సా హస్నాయిన్



పల్లె భవజ్ఞ



ప్రసీద

జగిత్యాల అగ్రికల్చర్: ఇంటర్ ఫలితాల్లో జగిత్యాల అల్ఫోర్స్ కళాశాలకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను హఫ్సా హస్నాయిన్ 468, సౌందర్యలహరి 468, అంజన 467, అనుగంటి నిషిత 467, ప్రత్యూష 466, నవ్య 466, అనన్యరెడ్డి 466, చరిత 466, చరణ్ 466 మార్కులు సాధించగా సీఈసీ విభాగంలో పల్లె భవజ్ఞ 500 మార్కులకు గానూ 493, ఎండీ సంసియా 492, అర్ఫ తనీమ్ 491, మహిరా బాశ్రీ 490, అయేషా ఫిర్దోస్ 490 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో సోబియా తస్నీమా 436, రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గానూ ప్రసీద 994, వర్నిత్ 993, కృష్ణవేణి 992, ఫిర్దోస్ 992, నిషిత 991, మైథిలి 991, శ్రీయుక్త 990 మార్కులు సాధించగా, రెండవ సంవత్సరం బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను సలేహాతబసుమ 990 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

కేజీబీవీలో వంద శాతం ఉత్తీర్ణత

పెగడపల్లి : ఇంటర్మీడియట్ ఫలితాలలో మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో రెండవ సంవత్సరంలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలలో 93 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మీనాక్షి తెలిపారు. మోడల్ స్కూల్‌లోని మొదటి సంవత్సరం ఫలితాలలో 72 శాతం, రెండవ సంవత్సరం ఫలితాలలో 84శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మొదటి సంవత్సరం బైపిసి విద్యార్థి కె.అక్షయ 440 మార్కులకు గాను 425 మార్కులు సాధించి కాలేజి టాపర్‌గా నిలిచినట్లు, రెండవ సంవత్సరం ఎంపిసి విభాగంలో రేవతి 1000 మార్కులకు గాను 968 మార్కులు సాధించి కాలేజి టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు.

●పీఆర్‌బీఎంలో..

ఇంటర్ ఫలితాలలో పట్టణంలోని పీఆర్‌బీఎం కళాశాలలో చదివిన విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు కళాశాల కరస్పాడెంట్ పోతని ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఫలితాలలో ద్వితీయ సంవత్సరం బీపీసీ విభాగంలో కుబా అంజుమ్ 1000 మార్కులకు గాను 993 మార్కులు, ఎంపీసీ విభాగంలో దోంతుల కార్తికేయ 992, సీఈసీ విభాగంలో అక్ష 978 మార్కులు సాధించి ప్రతిభ కనపరిచినట్లు పోతని ప్రవీణ్ కుమార్ తెలిపారు. మొదటి సంవత్సరం బీపీసీ విభాగంలో గుండేటి భూవనశ్రీ 440 మార్కులకు గాను 436 మార్కులు, సీఈసీ విభాగంలో గురుడు అక్షయ 500 మార్కులకు గాను 474 మార్కులు, ఎంపీసీ విభాగంలో కరీం అబ్దుల్ 470 మార్కులకు 458 మార్కులు సాధించినట్లు కరస్పాడెంట్ ప్రవీణ్ తెలిపారు.

●పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల ఫలితాలలో ఇంటర్ విద్యార్థులు ప్రతిభ కనపరిచనట్లు కరస్పాడెంట్ శేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్వేత తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో సింగు మహిక 470 మార్కులకు 464 మార్కులు, బైపీసీ విభాగంలో ఆర్బీయా 440 మార్కులకు 425 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో కోమ్మనపల్లి మనోత్ర 1000 మార్కులకు గాను 973 మార్కులు, బూపల్లి రక్షణ 973 మార్కులు, బైపీసీ విభాగంలో బండి శ్రీ శరణ్య 1000 మార్కులకు గాను 980 మార్కులు, ఎంఈసీ విభాగంలో చిలుక హర్షిణీ 1000 మార్కులకు గాను 970 మార్కులు, సీఈసీ విభాగంలో దువ్వాక వైష్ణవి 1000 మార్కులకు గాను 950 మార్కులు సాధించి ప్రతిభ కనపరిచినట్లు వారు తెలిపారు.

● మోడల్‌స్కూల్‌లో..

మల్యాల: నూకపల్లి మోడల్‌స్కూల్ విద్యార్థులు 96శాతం, ప్రథమ సంవత్సరంలో 84 శాతం ఉత్తీర్ణత సాధిం చారు. సెకండియర్ బైపీసీలో డి.ఈశ్వరీ 965, నిహారిక 945, ఎంపీసీలో సంపత్‌కుమార్ 928, శ్రావణీ 929, సీఈసీలో అనిరుధ్ 819, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో వర్షిని 461, వైశాలి 448, శ్రీనిధి 448, బైపీసీలో వర్షినీ 389, సీఈసీలో శరణ్య 425 మార్కులు సాధించారు.

●మోడల్ స్కూల్‌లో..

కోరుట్ల రూరల్ : మండలంలోని కల్లూర్ మాడల్ స్కూల్‌లో రెండవ సంవత్సరం బీపీసీ విభాగంలో ప్రవళిక 1000 మార్కులకు గాను 981 మార్కులు, బీపీసీ విభాగంలో శృతి 1000 మార్కులకు గాను 959 మార్కులు, సీఈసీ విభాగంలో మైత్రి 1000 మార్కులకు గాను 842 మార్కులు, ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎంపీసీ విభాగంలో స్వేత 470 మార్కులకు 470 మార్కులు, బీపీసీ విభాగంలో మరిపల్లి హర్షిత 440 మార్కులకు గాను 421 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు.

73 శాతం ఉత్తీర్ణత

బీర్పూర్: బీర్పూర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్‌లో 73శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. ఇంటర్ సెకండియర్‌లో బైపీసీ చదువుతున్న బోరే రోషిని 957 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది.

పెద్దాపూర్ గురుకులం విద్యార్థుల ప్రతిభ

మెట్‌పల్లి రూరల్: మండ లంలోని పెద్దాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ సంక్షేమ బాలురుల గురుకుల కళాశాల విద్యార్థులు సత్తాచాటారని ప్రిన్సిపాల్ మాధవిలత తెలిపారు. ఎంపీసీ మొదటి సంవ త్సరంలో 470కి గాను 467 మార్కులు రాజేందర్ సాధించి స్టేట్ సెకండ్ ర్యాంకర్‌గా నిలిచాడన్నారు. రెండవ సంవత్సరం ఎంపీసీలో ఫస్ట్ అభిషేక్ 988, సెకండ్ మనోజ్ 983, బైపీసీలో ఫస్ట్ అక్షయ్ 981, సెకండ్ అభిలాష్‌లు ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోనే ర్యాంక్‌లు సాధించారన్నారు.



రాజేందర్

కథలాపూర్ కళాశాలలో..

కథలాపూర్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ విభాగంలో ఏజీబీ ప్రియాంక 972 మార్కులు, బైపీసీ విభాగంలో గుర్రాల వైష్ణవి 952 మార్కులు, సీఈసీ విభాగంలో కోల సాత్విక 901, మొదటి సంవత్సరంలో ఎంపీసీలో అబానా సిరిన్ 459, బైపీసీలో దేశవేని రమ్య 383, సీఈసీలో గండిక హరిణి 461 మార్కులతో టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ ఎంపీసీ విభాగంలో యాటకార్ల జ్యోతిశ్రీ 944 మార్కులు, బైపీసీలో నేరెళ్ళ ఓంకారేశ్వరి 951, సీఈసీలో ఆస్మా 717 మార్కులు సాధించాడు. ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో ఆమేటి శ్రీరాం 451, బైపీసీలో గుండారపు మల్లీశ్వరి 356, సీఈసీలో కొమిరె మనోజ్ 320, హెచ్‌ఈసీలో దేశవేని ఆరుణ్ 237 మార్కులు సాధించాడని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ అచ్యుత్‌రాజ్ తెలిపారు.

ధర్మపురి మండలంలో..

ధర్మపురి: మండలంలోని మగ్గిడి మోడల్ కళాశాలకు చెందిన ఫస్టియర్‌లో 81.08 శాతం మంది విద్యా ర్థులు, సెకండ్ ఇయర్‌లో 93.27 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో గడ్డం కౌశిక్ 987 మార్కులు, ఏ. నక్షత్ర 986 మార్కులు, బైపీసీలో పి. రక్షిత 975 మార్కులు, సీఈసీలో ఏ. అనూష 957 అత్యధికంగా మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ధర్మపురి మైనార్టీ బాలికల రెసిడెన్సి జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ సీఈసీలో అఫ్రీన్ 968 మార్కులు, రియాజ్ 962 మార్కులు, హెచ్‌ఈసీ సెకండ్ ఇయర్‌లో అస్మిత 947 మార్కులు, కె. పూజ 934 అత్యధికంగా మార్కులు సాధించారు. విద్యార్థులను మగ్గిడి మాడల్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మ, మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి అభినం దించారు.



జి. కౌశిక్

● ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

మల్యాల:మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 73 మంది సెకండియర్ పరీక్షలు రాయగా 64 మంది విద్యార్థులు, ప్రథమ సంవత్సరంలో 105 మందికి 63 మంది ఉత్తీర్ణులయినట్లు ప్రిన్సిపల్ మోతె శివరామకృష్ణ తెలిపారు. బైపీసీలో సెకండియర్‌లో సదియా అనే విద్యార్థి 973 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

బాలికల హవా

వెల్గటూర్: మండలంలోని కేజీబీవీ, మాడల్ స్కూల్‌లలో బాలికలు సత్తా చాటారు. కుమ్మరిపల్లి మాడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 72 శాతం, ద్వితీయ సంవత్సరంలో 95 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో శ్రావ్య 947 మార్కులు, నిషా 934 మార్కులు, బైపీసీలో రమ్య 949 మార్కులు, ప్రసన్న 934 మార్కులు, సీఈసీలో శ్రీజ 851 మార్కులు, సూరజ్ 821 మార్కులు సాధించారు. కుమ్మరిపల్లి కేజీబీవీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 93.8 శాతం, ప్రథమ సంవత్సరంలో 87.8 శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్‌వో దీప తెలిపారు. ఇంటర్ ద్వితీయ బైపీసీలో హర్షిత 986 మార్కులు, అంజలి 970 మార్కులు, ఎంపీసీలో గాయత్రి 916, హేమశ్రీ 908 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ సెకండియర్ విద్యార్థిని ఎ. సౌజన్య 989 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంక్ సాధించినట్లు కాలేజ్ అధ్యాపక బృందం తెలిపారు. సెకండియర్ బైపిసిలో సింధు 974, సీఈసీలో గంగోత్రి 891, హెచ్‌ఈసీలో వరుణ్ 766, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో కె. అక్షయ్ 455, బైపిసిలో కె. నవీన 412, సీఈసీలో కె. రతిక 458, హెచ్‌ఈసీలో డి. హారిక 313 మార్కులు సాధించినట్లు కాలేజ్ ప్రిన్సిపాల్ ఆసం సంజీవ్ తెలిపారు.

●ఇబ్రహీంపట్నం మోడల్ జూనియర్ కాలేజ్‌లో చదువుతున్న గొండ హరిణి ఎంపిసి మొదటి సంవత్సరంలో 470 మార్క్‌లకు గాను 462 మార్కులు సాధించి స్టేట్ 7వ ర్యాంక్ సాధించినట్లు కాలేజ్ ప్రిన్సిపాల్ ఇల్లెందుల ప్రభాకర్ తెలిపారు.

కొడిమ్యాలలో..

కొడిమ్యాల: కొడిమ్యాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల టాపర్‌గా ఎంపీసీ విభాగం నుండి రెక్క లీనాశ్రీ 1000 మార్కులకు గాను 972 మార్కులు సాధించింది. బైపీసీలో ఎ. అమూల్య 1000 మార్కులకు గాను 910 మార్కులు, సీఈసీలో గుణవతి 1000 మార్కులకు గాను 953 మార్కులు, హెచ్‌ఈసీలో సుస్మిత 1000మార్కులకు గాను 630 మార్కులు సాధించారు. మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్, జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియెట్ రెండవ సంవత్సరం విద్యార్థిని డి. భూమిక బీపీసీలో 942 మార్కులు, ఎల్. సతీష్ ఎంపీసీలో 860 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బి. లావణ్య తెలిపారు.

రాయికల్ మండలంలో..

●రాయికల్: మండలంలోని ఇటిక్యాల టీజీఎంఎస్‌లోని విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఇ.రక్షిత 460, బైపీసీలో బి.సౌమ్య 404, సీఈసీలో సీహెచ్ శ్రీనిధి 469 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఆర్.త్రిష 951, బైపీసీలో కె.రాజేశ్వరి 939, సీఈసీలో పి.అక్షయ 949 మార్కులు సాధించారు. అలాగే ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో డి.విదూష 493, సీఈసీలో ఎన్.నందిని 492, ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఎన్.చంద్రకళ 969, సీఈసీలో బి.శివానీ 937 మార్కులు సాధించారు. ప్రణుతి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ సంవత్సరం ఎంపీసీలో సీహెచ్ హర్షవర్ధన్ 451, బైపీసీలో ముస్కాన్ బేగం 392, సీఈసీలో జె.రాకేష్ 375, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వి.రూప్సీ 977, బైపీసీలో టి.శ్రీజ 931, సీఈసీలో కె.శ్రీజ 818 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.

గొల్లపల్లిలో..

గొల్లపల్లి: గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 104మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయగా 76 మంది ఉత్తీర్ణత సాధించారు. కళాశాలలో ఎంపిసి చదివిన కలకోట శ్రీజ 989 మార్కులు, మామిడిపెల్లి హన్సిక 988 మార్కులు సాధించి మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచారని ప్రిన్సిపల్ ఏ. మల్లయ్య తెలిపారు.

గురుకుల విద్యార్థులకు ర్యాంకులు

●మల్యాల: మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు ఎంపీసీలో తమ్మనవేని సంజన 994 మార్కులు, నోముల దివ్యశ్రీ 993 మార్కులు, కాటిపల్లి సాహిత్య 992 మార్కులు, బైపసీలో ఓడ్నాల అక్షర 995, అకునూరి మీనాక్షి 995, కోలరిషిత 993, కట్కూరి గాయత్రి 992 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో అయితం వైష్ణవి 466, కట్ట అశిత్ర 466, నల్ల నవ్యశ్రీ 466, పోతు అనుశ్రీ 466, బైపీసీలో సిరికొండ వర్షిణీ 436, పాము వర్షిణీ 435, గంపల రమ్య 435, భుక్య పూజ 434 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు.

నల్లగొండ ఆలయంలో ముగిసిన టెండర్

కొడిమ్యాల, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన టెండర్లు ముగిసాయి. తల నీలాల సేకరణకు 8లక్షల 2వేల రూపాయలు, కిరాణం దుకాణం నిర్వహణకు 9లక్షల 2900 రూపాయలకు పాట దారులు టెండర్ దక్కించుకున్నట్లు ఆలయ ఈవో ఉడుతల వెంకన్న తెలిపారు. ఈ వేలం పాట కాలపరిమితి జూన్1, 2025నుండి మే31, 2027వరకు రెండు సంవత్సరాల పాటు ఉంటుందని ఈవో తెలిపారు. ఈ వేలం పాట కార్యక్రమంలో ఆలయ పరిశీలకుడు రాజమౌళి, కార్యాలయ సిబ్బంది రవి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మల్యాల, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంకు చెందిన అల్లూరి శారధ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామ ర్శించారు. ఎమ్మెల్యే వెంట దొంగ ఆనందరెడ్డి, ముత్యం శంకర్, రాంలింగారెడ్డి, అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, శనిగారపు తిరుపతి, కట్కుం వినయ్ పాల్గొన్నారు.

క్రీడల ప్రోత్సాహానికి ప్రభుత్వం నిరంతర కృషి



మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్

జగిత్యాల అగ్రికల్చర్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి):క్రీడల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని స్థానిక గీతా విద్యాలయం మైదానంలో జిల్లా గంగపుత్ర సంఘ ఆధ్వర్యంలో గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ-2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లా డుతూ గంగపుత్రులతో తమకు ఆత్మీయ అనుబంధం ఉందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక శ్రద్ధ వహించిందని, దీనిలో భాగంగా క్రీడా యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు గైకొంటుందన్నారు. బీసీ కులగణనకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి అని, శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టడం, మద్దతు తెలపడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. దేశంలో కులగణన చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఈ గణన ద్వారా 56శాతం బీసీల లెక్క తేలిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్‌లు గిరినాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు అరవింద్, ఆరుముల్ల పవన్, మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

● సంక్షిప్తం..

కోరుట్ల రూరల్: మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో పశువైద్య అధికారులు పశువులకు ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. మండల వైదాధికారులు సంతోష్ కుమార్, నరేష్ అద్వర్యంలో గ్రామంలోని 208 పశువులకు గాలి కుంట టీకాలను వేసినట్లు తెలిపారు.

●కోరుట్ల : పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ వారికోత్సవం మంగళవారం విద్యార్థుల ఆట పాట మధ్య సాగింది. కార్యక్రమంలో కరస్పాడెంట్ మనోజ్ కుమార్, ప్రిన్సిపల్ గంగాధర్ పాల్గొన్నారు.

●మెట్‌పల్లి రూరల్: మండలంలోని జగ్గసాగర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి హరిణి జిల్లా స్థాయిలో నిర్వహించిన మాథమాటిక్స్ అండ్ సైన్స్ క్విజ్ పోటీలో మొదటి విజేతగా నిలిచారు. మంగళవారం బీజేపీ మండలాధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్‌రెడ్డి పాఠశాలలో విద్యార్థిని హరిణిని సన్మానించారు.